# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :278 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: ఆదివారం 07-01-2024 | పేజీలు:4 వెల: 2.00


## దిల్‌బాగ్ సింగ్ ఇంట్లో నోట్ల కట్టలు

చండీగఢ్,అక్రమ మైనింగ్ కేసులో హరియాణా నేత దిల్‌బాగ్ సింగ్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన సోదాల్లో కోట్ల రూపాయల నగదు బయటపడింది. విదేశాల్లో తయారైన తుపాకులు, 100 మద్యం బాటిళ్లు, కేజీల కొద్ది బంగారం, వెండిని అధికారులు గుర్తించారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దిల్‌బాగ్ సింగ్, ఆయన అనుచరులకు చెందిన ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. గురువారం ఉదయం మొదలైన ఈ తనిఖీలు శుక్రవారం కూడా కొనసాగాయి. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ నేత దిల్‌బాగ్ సింగ్‌తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేందర్ పన్వార్‌పై కూడా ఈడీ దృష్టి సారించింది. మనీలాండరింగ్ చట్టం కింద సోనిపత్, మొహాలీ, ఫరీదాబాద్, చండీగఢ్, కర్నాల్, యమునా నగర్‌లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. యమునానగర్ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మైనింగ్‌పై జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధం విధించిన తర్వాత కూడా ఆ తరహా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వీరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలు కేసులు నమోదు కాగా.. ఈడీ మనీలాండరింగ్

## బీఆర్ఎస్ కి ఎంపీలు రాకపోతే....!?




హైదరాబాద్, తెలంగాణాలో పదేళ్ల అధికారం బీఆర్ఎస్ కి జారిపోయి నెల రోజులు పై దాటింది. కేసీఆర్ ని మాజీ సీఎం అని పిలవడానికి మీడియా కూడా అలవాటు పడిపోతోంది. ఎక్కడి కేసీఆర్ ఏమ ఉధృతి. ఏమ ఉద్యమ నేత దూకుడు అన్నట్లుగా ఆయన ప్రాభవం ఉండేది. మధ్యాహ్న మార్తాండుడి మాదిరిగా కేసీఆర్ టీడీపీ నుంచి బయటకువచ్చాక రెండున్నర దశాబ్దాల కాలంలో వెలిగిపోయారు. రాష్ట్రంలోని పార్టీలను ఉమ్మడి ఏపీలోని పార్టీలను విశేషంగా ప్రభావితం చేసి తాను లేని తెలంగాణా రాజకీయం లేదనిపించింది. 2014, 2018లో అద్భుత విజయాలు అందుకున్న కేసీఆర్ 2023లో హ్యాట్రిక్ విక్టరీ సాధించి సౌత్ ఇండియాలోనే రికార్డు సాధించిన తొలి సీఎం గా చరిత్రలో నిలవాలని ఎంతో ఆశించారు. కానీ జరిగింది వేరుగా ఉంది. కేసీఆర్ రాజకీయ జీవిత చరమాంకంలో అనూహ్యమైన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఓటమి పాలు అయింది. కేంద్రంతో కొట్లాడి సాధించామని చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా హవా తగ్గిపోతున్న ఛాయలు కనిపిస్తున్నాయి. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ తన రాజకీయాన్ని మార్చుకున్న యువకుడు అయిన రేవంత్ రెడ్డికి సీఎం పదవి కట్టబెట్టడం, తెలంగాణాలో తొలి నెల రోజుల కాంగ్రెస్ పాలన జనాల అభీష్టానికి అనుకూలంగా ఉండడంతో మంచి మార్కులే పడ్డాయి. ఇక కాంగ్రెస్ కల్చర్ అని అంతా నెగిటివ్ గా చెప్పుకునే వర్గ పోరు కూడా ఏమీ లేదు. సీనియర్లు కూడా మంత్రులుగా ఉన్నా ఎమ్మెల్యేలుగా ఉన్నా నేతలుగా ఉన్నా తమ పని తాము చేసుకుంటున్నారు. ఒక విధంగా చెప్పాలి అంటే కూల్ గా కాంగ్రెస్ ఏలుబడి సాగుతోంది. దాంతో తొందరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ హవా కొనసాగే అవకాశాలు నూటికి రెండు వందల శాతం ఉండవచ్చు అని అంటున్నారు. సర్వేలు సైతం ఇదే పరిశీలన బల్లగుద్ది మరీ చెబుతున్నారు. మొత్తం పదిహేడు ఎంపీ సీట్లలో కాంగ్రెస్ కి పది సీట్లు వస్తాయని ఒక అంచనా ఉంది. అదే నిజం అయితే ఇప్పట్లో కాంగ్రెస్ ని కొట్టే వారే లేరు అన్నది కూడా వాస్తవం. మరో వైపు చూస్తే ఆరు నూరు అయినా బీఆర్ఎస్ ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని భావించిన ఆ పార్టీ పెద్దలకు అసెంబ్లీ ఎన్నికలు దిమ్మ దిరిగే ఫలితాలు ఇచ్చారు. 2023 పోతూ పోతూ గులాబీ తోటలో విషాద గీతాన్ని వినిపించింది. అయితే మెల్ల అన్నట్లుగా లోక్ సభ ఎన్నికలు కూడా దగ్గరలో ఉండటం బీఆర్ఎస్ పార్టీకి కాసింత ఊరట. అయితే మరో వైపు చూస్తే అదే అసలైన అగ్ని పరీక్ష. ఇంకా కాంగ్రెస్ పార్టీ హనీమూన్ కూడా ముగియకుండా ఆ వేడిలో వచ్చే ఎంపీ ఎన్నికలు కచ్చితంగా హస్తం పార్టీకి ఫేవర్ గానే ఉంటాయని అంటున్నారు. అది బీఆర్ఎస్ కి మింగుడు పడని వ్యవహారమే. కనీసం ఒక ఏడాది కాలం ఆగి ఎంపీ ఎన్నికలు వస్తే కనుక బీఆర్ఎస్ కి ఎంతో కొంత పుంజుకునే పరిస్థితి కనిపిస్తుంది. ఏది ఏమైనా లోక్ సభ ఎన్నికలు దేశమంతా షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న వేళ ఫేస్ చేయాల్సిందే. ఇక తొలి విడతలోనే ఏపీ తెలంగాణకు ఎన్నికలు అంటున్నారు. దాంతో మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం అయినట్లుగా ఉందా అంటే కేటీయార్ తన భుజ స్కందాల మీదనే ఈసారి గెలుపు బాధ్యతలు వేసుకున్నారు. కేసీఆర్ బాత్ రూంలో జారిపడి తుంటి ఎముక గాయంతో ఆరు నుంచి ఎనిమిది వారాల పాటు విశ్రాంతి తీసుకోవడం జరుగుతోంది. దాంతో ఆయన ఎంపీ ఎన్నికల వెళకు అంతగా రెడీగా ఉండరని అంటున్నారు. మరో వైపు చూస్తే కేసీఆర్ ని ఇప్పట్లో జనంలోకి తెచ్చే ప్లాన్ కూడా బీఆర్ఎస్ కి లేదని అంటున్నారు. దాంతో కేసీఆర్ తోనే ఎంపీ ఎన్నికలను మొత్తం నడిపించాలని చూస్తోందని అంటున్నారు. అందుకే సమీక్షలలో కేటీయార్ కనిపిస్తున్నారు. ఆయన బొమ్మతోనే ఎంపీ ఎన్నికలకు గులాబీ పార్టీ పోతోంది. అయితే కేసీఆర్ ఊరూ వాడా తిరిగి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తేనే పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చింది. దానికి మరో కారణం కుటుంబ పాలన అన్న ఘాటు అయిన విమర్శ. ఇపుడు అదే పార్టీ నుంచి వారసుడిగా కేటీఆర్ జనంలోకి వెళ్తే ఆయన బొమ్మకు ఓట్లు పడతాయా అన్న చర్చ కూడా ఉంది. బీఆర్ఎస్ మీద వ్యతిరేకత దీని వల్ల ఇంకా అలాగే ఉంటుందా లేక పెరుగుతుందా లేక తగ్గుతుందా అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. ఏది ఏమైనా కేటీఆర్ ఇపుడు తన చేతిలోకి చక్రం తీసుకున్నారు. మరి ఆయన స్టామినాకు కూడా ఇది పరీక్ష. డబుల్ డిజిట్ నంబర్ ని సాధిస్తామని పార్టీ మీటింగులలో తప్పకుండా ఆయన చెబుతున్నారు. అయితే అది సాధ్యమేనా అన్నది ఒక సందేహం. అదే టైం లో బీఆర్ఎస్ కి ఎంపీ సీట్లు పెద్దగా రాకపోతే ఆ పార్టీ పరిస్థితి ఏంటి అన్నది చాలా పెద్ద ప్రశ్నగా ఉంది. జవాబు తెలియాలి అంటే మరి కొద్ది నెలలు వేచి చూడాల్సిందే.

## తెలంగాణాలో మెగా డీఎస్సీపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తులు!!

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఇదే అంశంపై ఆయన విద్యాశాఖతో సమీక్షలు చేస్తున్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేశారు. 2023 సెప్టెంబరు నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయబడింది. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే, గత 2023 అక్టోబరులో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో ఈ మెగా డీఎస్సీ నిర్వహణకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో 2023 డిసెంబరు 30వ తేదీ రేవంత్ రెడ్డి విద్యాశాఖపై సమీక్ష చేశారు. ఇందులో ఆయన కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పాఠశాల ఉండాలని.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20,740 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో డీఎస్సీ నిర్వహణ ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. సీఎంగా కేసీఆర్ ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో గత యేడాది మాత్రమే డీఎస్సీ నోటిఫి.కేషన్ జారీ అయింది. అయితే, ఇది నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీ సింది. తొమ్మిదేళ్లు ఖాళీగా ఉండి, ఎన్నికల సమయంలో హడావుడిగా నోటిఫికేషన్ జారీచేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీని చిత్తుగా ఓడించారు.



## ఎంపీకి,పార్టీకి రాజీనామా చేయాలని కేశినేని నిర్ణయం



అమరావతి, బెజవాడ ఎంపీ కేశినేని నాని ఎంపీ పదవికి, టీడీపీ పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్టు ప్రకటించారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి ఎంపీ పదవికి రాజీనామా చేసి అనంతరం తెలుగు దేశం పార్టీ నుండి కూడా బయటకు వస్తానని ప్రకటచించారు. 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలిచినప్పటి నుండీ పార్టీ పై పలు సందర్భాల్లో తన అసంతృప్తిని బయట పెట్టిన కేశినేని నాని ది ఎప్పుడూ ముక్కుసూటి వ్యవహారమే. అయితే గత కొన్ని రోజులుగా ఆయన కు విజయవాడ ఎంపీ సీటు మరోసారి దక్కదు అనే ప్రచారం ఊపందుకుంది. దానికి తగ్గట్టుగానే టీడీపీ లో నానికి బదులుగా ఆయన సోదరుడు కేశినేని చిన్ని కి ప్రాధాన్యత లభించడాన్ని నాని పలు సందర్భాల్లో విమర్శిస్తూ నే వచ్చారు. తిరువూరు లో చంద్రబాబు బహిరంగ సభ జరుపనున్నారు. దానికి సంబంధించిన సన్నాహక సదస్సులో కేశినేని నాని ఫోటో లేకపోవడం తో నాని, కేశినేని చిన్ని వర్గాల మధ్య కొట్లాట జరిగింది.దీనిలో బందోబస్తుకు వెళ్ళిన పోలీసులకు కూడా దెబ్బలు తగిలాయి. వెంటనే రంగం లోకి దిగిన చంద్రబాబు తన రాయబారులు గా కొనికళ్ళ నారాయణ లాంటి కీలక నేతల్ని నాని వద్దకు పంపించి తిరువూరు సభకు దూరంగా ఉండమని చెప్పినట్టు నాని తెలిపారు. అలాగే విజయవాడ ఎంపీ సీటు కూడా వచ్చే ఎన్నికల్లో తనకు ఇవ్వరని చెప్పినట్టు కూడా ప్రకటించారు . ఇదే విషయమై నిన్న మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడి నిర్ణయానికి తాను విధేయుడు గా ఉంటానని అన్నారు. అయితే ఒకరోజు గడిచే లోపులోనే తాను పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేయబోతున్నట్టు ప్రకటించి సంచలనం సృష్టించారు. దీనితో నాని వ్యూహం ఏంటి ఆయన రాజకీయ అడుగులు ఎటువైపు పడబోతున్నాయి అనేదానిపై చర్చ జరుగుతోంది. పార్టీ మహానాడుల్లో కూడా పాల్గొనని.. పార్టీ ఆఫీసుపై దాడి చేస్తే కనీసం స్పందించని నానికి బుజ్జగించి పార్టీలో ఉంచుకోవాల్సిన అవసరం లేదని టీడీపీ హైకమాండ్ భావిస్తోంది.

### అయోధ్యకు లక్ష లడ్డూల పంపిణీ

తిరుమల,ఈనెల 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడికి లక్ష లడ్డూలను పంపనున్నట్లు తితిదే ఈవో ధర్మారెడ్డి తెలిపారు. ఒక్కో లడ్డూ 25 గ్రాములు ఉంటుందని చెప్పారు. సనాతన హైందవ ధర్మ ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు తిరుమలలో ధార్మిక సంస్థలతో సదస్సు నిర్వహించనున్నట్లు ధర్మారెడ్డి తెలిపారు. ఈ సదస్సుకు దేశంలో ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరవుతారని చెప్పారు.

## సమస్యలన్నీ తప్పకుండా తీరుస్తాం

### – జర్నలిస్టు సంఘాలకు స్పష్టమైన హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...





హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో అనేక ఆర్థిక మూలాలలతో ముడిపడి ఉన్న సమస్యలు ఎన్నో ఉన్నాయని, అందులో జర్నలిస్టుల సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, అవన్నీ తప్పకుండా ఒక ప్రణాళికా బద్ధంగా తప్పకుండా తీరుస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘాల సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు కె.కోటేశ్వర్ రావు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావులతో మంత్రి ఏకాంత చర్చలు జరిపారు. జర్నలిస్టులకు ఉన్న అనేక సమస్యలలో ఎక్కువ సమస్యలు పరిష్కరించే మార్గాలతో పాటు, చిన్న , మధ్య తరగతి పత్రికల మనుగడ కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేయాలనుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నట్లు, వీలైనంత త్వరగా ఆ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ విషయంలో జర్నలిస్టు సంఘాల సూచనలపై ముందుకు సాగుతున్నట్లు మంత్రి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.ఈ సందర్భంగా గతంలో జరిగిన అనేక ఆర్థిక విషయాలపై తప్పుడు పనులు చేసిన ఒప్పంద ఉద్యోగులపై తొలుత చర్యలు ప్రారంభించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఆ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలి



హైదరాబాద్, కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా రద్దు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పదేండ్లలో లక్షల మందికి ఉపయోగపడి, వారి జీవితాల్లో మార్పు తెచ్చిన కార్యక్రమాలను సైతం రాజకీయ దురుద్దేశంతో పకన పెడుతున్నదని. రాష్ట్రంలోని అన్ని వర్గాలను పురోగమించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన పథకాలను రాజకీయకోణంలో ఆలోచించి రద్దు చేయటం దారుణమని అన్నారు. శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రదర్శించారు.గత ప్రభుత్వ పథకాల రద్దుపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఉన్నాయి. ప్రభుత్వం అందించిన అధికారిక పత్రాలతో లబ్ధిదారులను ఆశ్రయించే అవకాశం ఉందని కోర్టు తెలిపింది. ప్రజల ప్రయోజనాలకు లబ్ధి కలిగించే ఏదీ వ్యతిరేకించినా, రద్దుచేసినా ప్రజల కోసం బీఆర్ఎస్ నిలబడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, ఏ పార్టీ ఉన్నా, ప్రభుత్వం అనే వ్యవస్థ శాశ్వతం అని గుర్తుంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు, నిధులు ఇచ్చిన రోడ్లు, భవనాలు వంటి ప్రజాప్రయోజన మౌలిక వసతులను రద్దు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే గృహలక్ష్మి రద్దు చేస్తూ జీవో ఇచ్చిందని, లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యి అధికారిక పత్రాలు అందుకున్నవారి ఏమిటో స్పష్టం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గొర్రెల పంపిణీ ద్వారా లక్ష ల మంది యాదవుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా కలిగిందని, ఇలాంటి వాటిని కూడా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ పథకంలో భాగంగా తమ వాటాగా డీడీలు కట్టిన వారికి వెంటనే గొర్రెలను పంపి ణీ చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు ఏర్పాటు కూడా రద్దు చేయాలని ఆలోచిస్తున్నదని, రూ. 12 లక్షలు ఇస్తామన్న హామీకి కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన వారికి తక్షణమే నిధులు అందించి, యూనిట్లు ప్రారంభం అయ్యేలా చూడాలని చెప్పారు.

**బలహీనవర్గాలకు కాంగ్రెస్ ద్రోహం**

పేదలకు మేలు చేసే గృహలక్ష్మిని రద్దు చేసి న కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రతి సంక్షేమ పార్టీ రద్దు చేసి రాష్ట్ర ప్రజలకు అధికార తీరని ద్రోహం చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు అం డగా పార్టీ తరపున నిరసనలు చేపడతామని తెలిపారు. పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ ఛార్జీలు ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పట్టణాలు, గ్రామాలకు గత ప్రభుత్వం మం జూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ ప్రభుత్వం రద్దు చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలు, టీయూఎఫ్ఐడీసీ, ఇతర సంస్థల ద్వారా అందించిన నిధులను రద్దు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశా రు. రోడ్లు, భవనాలు, ఇతర పౌర వసతి కార్యక్రమాలు ప్రారంభం కావాల్సి ఉన్న నేపథ్యంలో వీటిని రద్దు చేయడం దుర్మార్గమని ఉంది. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్లను కూడా రద్దు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడాలని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలకు దిశానిర్దేశం చేశారు.

### కాంగ్రెస్‌ను బద్నామ్ చేసే కుట్ర

హైదరాబాద్,బీఆర్ఎస్ నేతలకు పనిలేక 420 బుక్ లెట్‌తో కాంగ్రెస్ పార్టీని బద్నామ్ చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపెంచారన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవరు స్తుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భయం పట్టుకుందన్నారు.

## మోడీకి మరో సర్టిఫికెట్.. రాహుల్ కామెంట్ ఏంటి?

న్యూఢిల్లీ, ప్రధాని నరేంద్ర మోడీకి మరో సర్టిఫికెట్ దక్కింది. తాజాగా భారత దేశ పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక వెలువరించింది. మోడీ హయాంలో దేశంలో అభివృద్ధి వేగంగా సాగుతోందని, దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఐక్యరాజ్యసమితి ఆర్థిక రిపోర్టులో గుర్తించింది. సమితి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్స్ రిపోర్టు ప్రకారం.. భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.2 శాతం ఉంటుందని తేలింది. భారత్ ఆర్థిక వృద్ధిలో పురోగతి సాధిస్తుందని'రాజ్యసమితి ఐక్యత. అయితే.. ఇదంతా కూడా మోడీ దూరదృష్టి.. ఆయన పాలనతోనే సాధ్యమైందని వివరించడం గమనార్హం. ఉత్పత్తి, తయారీ రంగాల్లో బలమైన వృద్ధి కారణంగా భారత్ దూసుకుపోతోందని. దేశ అధిక పెట్టుబడులను ఆకర్షించినట్లు సమాచారం.ఐక్యరాజ్యసమితి ఆర్థిక విభాగం తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం..ప్రభుత్వ మౌలిక సదుపాయల ప్రాజెక్టుల్లో పురోగతి, విదేశీ కంపెనీల రాక బాగా పెరిగింది. 2023 మూడో త్రైమాసికంలో మిగిలిన దేశాలతో పోల్చితే భారత్ మంచి ఫలితాలు కనబరిచింది. అభివృద్ధి చెందిన దేశాల కంటే అభివృద్ధి చెందుతు న్న దేశాలు పెట్టుబడులను ఎక్కువగా ఆకర్షిస్తున్నట్లు రిపోర్టు స్పష్టం చేసింది. దక్షిణాసియాలో పెట్టుబడులకు భారత్ స్వర్గధామంగా నిలిచింది.అని నివేదిక అందించింది. రాహుల్ ఏంటి? అయితే.. ఈ పరిణామం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌ను ఇరకాటంలోకి నెట్టింది. ఆయన ఇప్పుడు ఏమంతరనేది ఆసక్తిగా మారింది. ఎక్కడ ఏ వేదిక ఎక్కినా.. రాహుల్ గాంధీ ప్రధాని మోడీపై విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. పైగా ఎన్నికల వేళ మరింత దాడి పెంచారు. ఇలాంటి కీలక సమయంలో అనూ హ్యంగా మోడీకి సర్టిఫికెట్ ఇస్తూ.. ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన ఆర్థిక నివేదిక రాజకీయంగా కూడా ప్రభావం చూపుతుందని అంటున్నారు. మరి సిఫార్సు రాహుల్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.



## సంపాదకీయం

ఆదివారం 07-01-2024

# బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు !

ఎన్నికల్లో ఓటమిని బీఆర్ఎస్ అంగీకరించలేకపోతోందని ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలతో అర్థం అవుతోంది. నెలరోజులు తిరక్కుండానే కాంగ్రెస్‌ను 420 అంటూ బుక్‌లెట్ విడుదల చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా చూడాలి. దాదాపు పదేళ్లపాటు అహంకారంతో కూడిన అధికారం చెలాయించి..తెలంగాణను అప్పులకుప్పగా తయారు చేసిన కెసిఆర్, ఆయన కుటుంబం ఇప్పుడు, అప్రజా స్వామికంగా మాట్లాడుతోంది. అధికారం పోవడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రేలాపనలు చేస్తోంది. దళిత సిఎం వంటి హామీ మొదలు అనేక హామీలను అమలు చేయకుండా, తెలంగాణ అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణను దోచుకున్నది చాలక ఇప్పుడు ..కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే బురదజల్లే మైండ్‌గేమ్ ఆడుతోంది. ఎక్కడ తమ అవినీతిని తవ్వి తీస్తారోనన్న భయం బీఆర్ఎస్ నేతలను వెన్నాడుతోంది. అందుకే నిద్ర పోవడం లేదు. వెంటనే హామీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదేమో. పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఓట్లు పడాలంటే ఇలాంటి ఎత్తుగడలు వేయాలని అనుకుంటున్నారేమో...ఇంకా అధికార మత్తు వీడకపోవడం వల్ల..తమకు అధికారం లేదన్న నిజాన్ని గుర్తించకుండా చేస్తున్న విపరీత వ్యాఖ్యలు తప్ప మరోటి కాదు. వారి మాటలు వింటున్న వారికి వెగటు పుట్టించడమే గాకుండా..ప్రజల్లో ఛీత్కరించుకునే పరిస్థితి రాబోతోంది. ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేశారని, తమను ఓడించి తప్పు చేశామని బాధపడుతున్నారని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖలు ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ముఖ్యంగా కెటిఆర్ తదితరులు ఇలా అనుకుంటున్న తీరును రిదిద్దుకుంటే మంచిది. నిజానికి ప్రజలు సరిగ్గానే ఓటేశారు. కెసిఆర్ అహంకార పూరిత అధికారాన్ని తట్టుకోలేకనే దించేశారు. దీనికి లెక్కలు కట్టాల్సిన పనిలేదు. తమకు , కాంగ్రెస్ పార్టీకి కేవలం రెండు శాతం ఓట్ల తేడానేనని లెక్కలేయడం మానేస్తే మంచిది. గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ముమ్మాటికీ బిఆర్ఎస్ అని చెప్పక తప్పదు. 32 మెడికల్ కాలేజీలకు బదులు 32 యూట్యూబ్ చానళ్లు పెట్టుకోవాల్సిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఫ్రస్టేషన్‌ను నిరూపిస్తోంది. అధికారమనే పొర కమ్మడంతో ప్రజలు కనిపించక పాలన చేశారు. ప్రజాభవన్ వద్దకు వెళితే ప్రజలు ఎలాంటి సమస్యలతో వస్తున్నారో కనిపిస్తుంది. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ పేర్లతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి, బలవంతంగా రైతుల భూములు గుంజుకుని, తమ ఫామ్‌హౌజ్ భూములకు మాత్రం కంచెలు వేసుకుని నిరంకుశంగా పోలీసులతో లాఠీ దెబ్బలు తినిపించి, ప్రజలను, రైతులను జైళ్లకు పంపి, ఊచలు లెక్కబెట్టించిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు. ఇవన్నీ కాదనలేని సత్యాలు. నిరంకుశ పాలనను తారాస్థాయికి తీసుకుని వెళ్లిన విషయం మరచిపోయి...ఇప్పుడు నంగనాచి మాటలు మాట్లాడితే ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. మొత్తంగా కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ హైకమాండ్ తీరు తప్పుల్ని దిద్దుకునేలా కనిపించడం లేదు. ఎందుకు ప్రజలు తమను దూరం పెట్టారో కారణాలను విశ్లేషించడం లేదు. లోతుగా విశ్లేషిస్తే గ్రేటర్‌లో తప్ప.. మిగిలిన ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఏకంగా పది శాతానికిపైగా ఓట్ల తేడాతో వెనుకబడిందని ఫలితాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్దిచెప్పుకుంటే సరిపోదు. తప్పులు సరిదిద్దుకుందామన్నా ఇప్పుడు అవకాశం లేదు. కాళేశ్వరం పాపం బద్దలు కాబోతున్నది. సింగరేణి పాపం కూడా బద్దలు కాబోతున్నది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపకం, దళితబంధు..ఇలా అన్ని స్కీమ్‌ల వెనక పెద్దపెద్ద స్కాములు ఉన్నాయని అంటున్నారు. ఇవన్నీ గమనించే కేటీఆర్ పదేపదే ఈ రెండుశాతం తేడా ఓట్ల సిద్దాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరించడం వల్లనే ప్రజలు తమకు బుద్ధి చెప్పారని అంగీకరించే సంస్కారం బిఆర్ఎస్ నేతలకు లేకుండా పోయింది. వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్నది అర్థం అయ్యింది. అందుకే నెలరోజులు కూడా కానీ కొత్త ప్రభుత్వాన్ని ఎలా బద్‌నామ్ చేయాలా అని ఆలోచన చేస్తున్నారు. ఓ వైపు బిజెపి, మరోవైపు బిఆర్ఎస్ ఇదే పనిలో ఉన్నాయి. తెలంగాణలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు విడుస్తున్నారు. కేటీఆర్ తీరు చూస్తుంటే అధికారం లేకపోవడంతో ఉండలేకపోతున్నారని అర్థం అవుతోంది. ప్రజల తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని ప్రజలు కూడా నిట్టూరుస్తున్నారు. చేసిన తప్పులను ఒప్పుకుని, మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తేనే బిఆర్ఎస్‌కు మనుగడ ఉంటుంది. ఇలాగే పిచ్చిపిచ్చిగా వాగితే మాత్రం ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయం. ప్రజల నాడిని పసిగట్టి ఆత్మపరిశీలన చేసుకుని పాలనను ప్రజలకు చేరువ చేయడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యింది. ప్రజలంటే లెక్కలేకుండా వ్యవహరించింది చాలక... సిఎం అన్నవాడు ప్రజలను కలవాల్సిన అవసరం ఏముందని వాదించిన మూర్ఖులు...ప్రజల ఓట్లు ఎందుకు కావాలో చెప్పలేదు. ప్రజలు కూడా తమకు అవసరం లేని, తమను కలవని సిఎం వద్దను కున్నారేమో.. అందుకే ఓడించారేమో.. వీరు ఇలాగే మాట్లాడితే..ఇలాగే లెక్కలు వేస్తే..వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత భంగపాటు తప్పదని గుర్తించాలి. అందుకే మంత్రి సీతక్క ఓ మాట అన్నారు...తమది గడీల పాలన కాదని..గరీబు బిడ్డల పాలన అని..!

# దేశంలో పౌరహక్కులకు రక్షణేది?





న్యూఢిల్లీ,భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గారికి...మానవ హక్కులు ఎ ప్రజాస్వామ్య నైతికత, పౌర, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పోరాడే భావాలు కలిగిన పౌరహక్కుల కార్యకర్తలుగా మేము ఈ లేఖను రాస్తున్నాం. ఈ లేఖ ద్వారా మీకు ఓ విజ్ఞప్తి చేయదలచుకున్నాం. మన దేశంలో ప్రశ్నార్థకంగా మారిన ప్రజల వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ గురించి ఈ లేఖలో ప్రస్తావిస్తున్నాం. రాజ్యాంగం ద్వారా రక్షణ పొందిన ఈ హక్కుల క్షీణతను మనం చూస్తునే ఉన్నాం.మన దేశంలో ప్రస్తుతం వింత ధోరణి కనిపిస్తోంది. ప్రజల వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛలకు సంబంధించిన ర్యాలీలు, శాంతియుత నిరసనలు, సమావేశాల అనుమతి నిరాకరణ ట్రెండ్ దేశంలో నడుస్తోంది. డిసెంబర్ 10న ఇటువంటి తాజా ఘటన జరిగింది. ఆ రోజు ప్రపంచమంతా ఐరాస 75వ 'మానవ హక్కుల దినోత్సవం' జరుపుకొన్నది. కానీ, మన దేశ రాజధాని ఢిల్లీ పోలీసులు ఈ కార్యక్రమ నిర్వహణకు అనుమతిని నిరాకరించారు. కొన్నిరోజుల ముందుగానే అనుమతి తీసుకున్నప్పటికీ, క్యాంపెయిన్ ఎజెనెస్ట్ స్టేట్ రిప్రెషన్ (సీఏఎస్ఆర్) తదితర 40 సంస్థలకు డిసెంబర్ 9న రాత్రి 9.15 గంటలకు సంబంధిత సమాచారం అందించారు. మార్చి 15న కశ్మీర్‌లో జరగాల్సిన 'కశ్మీర్‌లో మీడియాపై అణచివేత' కార్యక్రమం విషయంలోనూ ఇలాగే జరిగింది. 2 గంటల ముందు నోటీసులిచ్చి.. సదస్సు జరగాల్సిన గాంధీ పీస్ ఫౌండేషన్ వేదికను బారికేడ్లతో దిగ్బంధించారు. జమ్మూకశ్మీర్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి, న్యాయమూర్తి హుస్సేన్ మసూదీ సహా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, మానవ హక్కుల కార్యకర్తలు ఈ సదస్సులో ప్రసంగించారు. మార్చిలో ఢిల్లీలోని హెచ్‌కేఎస్‌ఆర్‌జీత్ భవన్‌లో నిర్వహించతలపెట్టిన 'భారత్ బచావో జాతీయ సదస్సు'కు ఇదే సమస్య ఎదురైంది. శాంతిభద్రతలు సాకుగా చూపి ఇలా అనేక సమావేశాలకు పోలీసులు అనుమతులు నిరాకరిస్తున్నారు.'స్వేచ్ఛను త్యజించటం అంటే మనిషిగా ఉండటాన్ని త్యజించటం, మానవత్వపు విధులు, హక్కులను అప్పగించటం' అని ఫ్రెంచ్ తత్వవేత్త, ప్రజాస్వామ్యవాది జీన్ జాక్వెస్ రూసో చెప్పారు. 'శాంతియుతంగా నిరసనలు తెలపడం ప్రజల ప్రాథమిక హక్కు. దాన్ని ఏకపక్ష కార్య నిర్వాహకులు లేదా శాసనాల ద్వారా ప్రజల నుంచి దూరం చేయలేరు' అని గతంలో ఓ కేసు విచారణ సందర్భంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా చెప్పింది. కానీ, పౌరహక్కుల అణచివేతపై నిరసన తెలిపేందుకు పూనుకున్న సీఏఎస్ఆర్, అనుబంధ సంస్థల కార్యకర్తలు, నిరసనకారులపై సాయుధ సిబ్బంది, పోలీసులు దాడులకు పాల్పడ్డారు. కాల్పులు జరుపుతామని మహిళలు, ఎల్జీబీటీ కార్యకర్తలను రాష్ట్రపతి భవన్ ఎదుటే బెదిరించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన ఓ జర్నలిజం విద్యార్థిని పోలీసులు కిరాతకంగా చితకబాదారు. ప్రైవేటు వేదికల్లో శాంతియుత నిరసన, సమావేశాలు నిర్వహించండి.. బారికేడ్లు ఏర్పాటుచేసి వేదికల యజమానులను బెదిరింపులకు గురిచేస్తున్నారు. జంతర్ మంతర్ తరహా ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని అనుకుంటే.. ఏమీ చేయలేని విధంగా చివరి నిమిషంలో అనుమతులు రద్దు చేస్తున్నారు. నిరసనల్లో పాల్గొంటున్న కార్యకర్తల కుటుంబసభ్యులకు ఫోన్లు చేసి మరోసారి నిరసనల్లో భాగం కాకుండా చూడాలని హెచ్చరిస్తున్నారు.మాతో పాటు దేశంలోని పలు వర్గాలను ప్రభావితం చేస్తున్న అనేక అంశాలివీ. తమ సమస్యలు, ఆందోళనలు, అసమ్మతులను లేవనెత్తడానికి ప్రజలను అనుమతించకపోతే.. మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఎలా అవుతుంది? ఒక సమావేశంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జికి మాట్లాడే అవకాశం లేకపోతే, మాజీ ప్రజాప్రతినిధులకు ప్రసంగించే హక్కు లేకపోతే, దేశంలోని సామాన్యులైన పేద ప్రజలకు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ ఎలా ఉంటుంది? మన దేశంలో ఆందోళనకరంగా పరిణమిస్తున్న ప్రస్తుత పరిస్థితులను ఈ లేఖ ద్వారా మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. కాబట్టి దీన్ని సుమోటోగా స్వీకరించి ప్రజా హక్కులను పరిరక్షించాలని వేడుకుంటున్నాం. ఈ లేఖ పట్ల సానుకూలంగా స్పందించి.. శాంతిభద్రతల పేరుతో హక్కుల అణచివేతకు గురవుతున్న పోలీసులు, పరిపాలనా యంత్రాంగాలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేస్తుందని ఆశిస్తున్నాం.

–సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్కు 135 మంది పౌరహక్కుల కార్యకర్తలు, విద్యావేత్తలు,మేధావులు రాసిన బహిరంగ లేఖ సారాం

# శాంతిభద్రతల్లో తిరుగులేని హైదరాబాద్..

# అతివలకు అత్యంత భద్రనగరి భాగ్యనగరం




హైదరాబాద్,'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత'.. ఎకడైతే స్త్రీలు గౌరవింపబడతారో అకడ దేవతలు కొలువై ఉంటారు.. అనే స్ఫూర్తి తెలంగాణలో విరాజిల్లుతోంది. పదేండ్ల పాలనలో కేసీఆర్ తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా హైదరాబాద్ నగరంలో మహిళలు భద్రంగా, భరోసాతో జీవనం సాగిస్తున్నారు. ఉమెన్ సేఫ్టీ వింగ్‌తో మహిళ భద్రత తమ తొలి ప్రాధాన్యమని కేసీఆర్ చాటిచెప్పారు. మహిళా సమస్యలపై 'సాహస్' అస్త్రాన్ని సంధించారు. షీ టీం తీసుకొచ్చి పోకిరీల్లో వణుకు పుట్టించారు. పసిపాప నుంచి కాలేజీకి వెళ్లే అమ్మాయి వరకు, ఇంట్లో గృహిణి నుంచి పనిప్రదేశంలో ఉన్న మహిళ వరకు అందరికీ నేనున్నానంటూ 'భరోసా' కల్పించారు.ఇటువంటి ఎన్నో గొప్ప గొప్ప సంస్కరణలతో హైదరాబాద్ నగరాన్ని ఆడబిడ్డలకు రక్షణగా తీర్చిదిద్దారు. తాజాగా మహిళల సంరక్షణ, ఉపాధి, వసతి, పని ప్రదేశాల్లో భద్రత వంటి 17 అంశాల్లో అవతార్ సంస్థ నిర్వహించిన ప్రత్యేక సర్వేలో దేశంలోని టాప్–5 నగరాల్లో హైదరాబాద్‌లో చోటు దక్కించుకుంది. డైవర్సిటీ, ఈక్వి టీ అండ్ ఇన్‌క్లూజన్ (డీఐఐ) సొల్యూషన్స్‌లో అగ్రగామి సంస్థగా పేరొందిన అవతార్‌లో 113 నగరాల్లో 'టాప్ సిటీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా–2023' పేరుతో సర్వే నిర్వహించబడింది. జూలై 2023– డిసెంబర్ 2023 మధ్య దేశంలో 1,200 మంది మహిళల అభిప్రాయాలు సేకరించబడ్డాయి. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే, జాతీయ జనాభా గణన, నేరాల రికార్డులతోపాటు వివిధ ప్రభుత్వ వనరుల నుంచి సేకరించిన డాటాలను కూడా సర్వేలో పరిగణలోకి తీసుకున్నారు. సోషల్ ఇన్‌క్లూషన్ స్కోర్ (ఎస్ఐఎస్), ఇండస్ట్రియల్ ఇన్‌క్లూజన్ స్కోర్ (ఐఐఎస్), సిటిజన్ ??ఎక్స్‌పీరియన్స్ స్కోర్ (సీఈఎస్) వంటివన్నీ తీసుకోవాలని సర్వే చేపట్టింది. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల జాబితాలో హైదరాబాద్ ఐదో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో చెన్నై, రెండోస్థానంలో బెంగళూరు, మూడోస్థానంలో పుణె, నాలుగోస్థానంలో ముంబై ఉన్నాయి. ఆరు నుంచి పదో స్థానం వరకు వరుసగా కోల్‌కతా, అహ్మదాబాద్, ఢిల్లీ, కోయంబత్తూర్, జైపూర్ నిలిచాయి.

హైదరాబాద్‌లో జీవనంపై 87.5 శాతం మంది సంతృప్తి

దేశంలోని 113 నగరాల్లో జీవించడంపై ఎంతమంది సంతృప్తితో ఉన్నారు? ఎంతమంది ఇబ్బందులు పడుతున్నారు? వంటి అంశాలు అవతార్ సంస్థ. పిల్లల విద్య, ఉన్నత విద్య, హెల్త్‌కేర్, ఉద్యోగ అవకాశాలు, పిల్లల సంరక్షణ, వినోదం, సేఫ్టీ, హౌసింగ్, ఉత్తమ జీవన ప్రమాణాలు, రవాణా సౌకర్యాలు, ఇంటి అద్దెలు, ఉమెన్ హాస్టల్స్, తాత్కాలిక వసతి సౌకర్యాలు, బిల్డింగ్ నెట్‌వర్క్, గ్రీన్ స్పేస్, ప్రభుత్వ సంస్థల స్పందన, మహిళా పోలీస్ అధికారులు అనే అంశాలను వివరించింది. అందులో హైదరాబాద్‌లో జీవించడంపై 50 శాతం మంది స్త్రీలు చాలా సంతోషంగా ఉన్నారు. 37.5 శాతం మంది స్త్రీలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జీవిస్తున్నామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 12.5 శాతం మంది మాత్రం కొంత ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. చెన్నైలో 55.6 శాతం మంది పాజిటివ్ అభిప్రాయాన్ని చెప్పగా, 44.4 శాతం మంది తటస్థంగా ఉన్నారు. శక్తివంతమైన ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్యం, సంరక్షణ, ఉత్తమ జీవన ప్రమాణాలు వంటి విషయాల్లో దేశంలోని టాప్–5 నగరంగా హైదరాబాద్ నిలిచిందని అవతార్ సంస్థ ఫౌండర్ డాక్టర్ సౌందర్య రాజేశ్ తెలిపారు.

పదేండ్లలో ఎన్నో సంస్కరణలు

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మహిళల రక్షణ, అభివృద్ధికి ఎన్నో గొప్ప సంస్కారాలు ప్రవేశ పెట్టింది. దేశంలోనే తొలిసారిగా ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను రూపొందించారు. ఆడబిడ్డకు ఆపదొస్తే 'షీ టీమ్స్' గుర్తుకు వచ్చే లా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఉమెన్ సెఫ్టీ వింగ్‌లో ప్రధానంగా ఎనిమిది విభాగాలు నిరంతరం పనిచేస్తున్నాయి. షీ టీమ్, భరోసా, సా హస్, ఎన్ఆర్ఐ సెల్, ఫ్రైడ్ ప్లేస్ సెల్, యాంటీ హ్యూమన్ ట్రాఫెకింగ్, ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్, సైబర్ అంబాసిడర్ ప్లాట్‌ఫామ్(ఏపీ)లు నిరంతరం స్త్రీల కోసం పనిచేస్తున్నారు. బాధితులకు అండగా ఉండేందుకు ఉమెన్ సేఫ్టీ వింగ్‌లోనే 'భరోసా' విభాగం పనిచేస్తోంది. మృగాళ్ల వేధింపులు అరికట్టేందుకు 'సాహస్' అనే (మాడ్యూల్) తీసుకొచ్చారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ఉమెన్ సేఫ్టీ వింగ్‌లోని 'యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్' మాడ్యూల్ తీవ్రంగా శ్రమిస్తున్న ది. రాష్ట్రవ్యాప్తంగా 30 ఏహెచ్‌టీ యూనిట్ల నుంచి తన పనిని నిర్వర్తిస్తున్నది. ఇలా.. ప్రతివింగ్‌కు సమర్థ అధికారులను నియమించారు. ఫలితంగా.. దేశంలోనే సేఫ్టీ ప్రదేశాల్లో హైదరాబాద్ టాప్ 5 నగరాల్లో నిలిచింది.

ఉమెన్ సేఫ్టీ వింగ్

షీ టీమ్, భరోసా, సాహస్, ఎన్ఆర్ఐ సెల్, ఫ్రైడ్ ప్లేస్ సెల్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్, సైబర్ అంబాసిడర్ ప్లాట్‌ఫామ్ (ఏపీ).

# మద్యనిషేధం మాటున భారీగా దోపిడీ

విజయవాడ,రాష్ట్రంలో అంచెలంచెలుగా మద్యపాన నిషేధాన్ని అమలు పరుస్తామని చెప్పిన సిఎం జగన్ ఆ మాటే మరిచారు. గత ఐదేళ్లుగా ఎక్కడా కనిపించని బ్రాండ్ల పేరుతో దండిగా డబ్బులు దండుకున్నారు. మద్యం ధరలపై మండిపడుతూ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా చూడాలి. మద్యనిషేధం ఏమయ్యిందని ఆమె ప్రశ్నిస్తున్నారు. అధికారం లోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం వ్యాపారం చేయడం, ఆపై మద్యం ధరలను భారీగా పెంచారు. మద్యం అలవాటును దూరం చేయటానికే ధరలను పెంచామని సమర్థించుకున్నారు. బ్రాండెడ్ మద్యం అమ్మకాలను ఆపి ఊరు పేరు లేని నాసిరకం మద్యాన్ని తీసుకువచ్చి మద్యం సేవించే వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీశారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుంచి భారీగా మద్యం అక్రమంగా రావడం, ప్రభుత్వం అరికట్టలేక ధరలను కొంత తగ్గించి, పాత బ్రాండ్లను మరలా తీసుకు వచ్చారు. ప్రభుత్వ నిర్ణయాలు మద్య నిషేధానికి విరుద్ధంగా, గందరగోళంగా ఉన్నాయి. మద్యం దుకాణాల వద్ద జరుగుతున్న అక్రమాలు అంతా ఇంతా కాదు. కోవిడ్ కాలంలో నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు తెరిచి ఉపాధ్యాయులను పర్యవేక్షకు లుగా నియమించి నడిపారు. డిజిటల్ చెల్లింపులకు అవకాశం లేదు. అందుకు సహేతుక కారణాలు చెప్పలేక పోయారు. భవిష్యత్తులో మద్యం అమ్మకాల ఆదాయాన్ని అధిక మొత్తంలో చూపించి భారీగా బ్యాంకు రుణాన్ని తీసుకున్నారు! నగదు లావాదేవీలలో భారీ అవకతవకలతో ఇప్పుడు ఆ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు పెడతామంటున్నారు! మద్య నిషేధం అమలుకు చిత్తశుద్ధి ఉంటే ఇన్ని విన్యాసాలు అవసరమా అన్న విమర్శలను పట్టించుకోలేదు. ఇలాంటి మోసపూరిత విధానాలతో పాలకులు ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారు. మొత్తంగా ఎపిలో మద్యనిషేధం పేరుతో ప్రభుత్వం బాగానే గడించింది. అలాగే అడ్డమైన బ్రాండ్లను తెచ్చి భారీగానే దోచుకున్నారు.

# ప్రజావాణిలో సమస్యల వెల్లువ

హైదరాబాద్,ప్రజావాణిలో ఎమెమెల్యేలు, నాటి మంత్రుల భూ కబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో దానం నాగేందర్, మాజీమంత్రి మల్లారెడ్డిలు కబ్జాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ముందు మాజీ మంత్రి మల్లారెడ్డి బాధితులు ఆందోళన చేశారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో సర్వేనెంబర్ 648/650లోని తమ భూములను మల్లారెడ్డి కబ్జా చేశారంటూ ఆరోపించారు. ప్రజావాణిలో తమ సమస్య విన్నవించేందుకు 600 మందికి పైగా బాధితులు వచ్చారు. శ్రీ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీలోని తమ భూములను మల్లారెడ్డి అప్పటి తన అధికారాన్ని ఉపయోగించి కబ్జా చేసారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. మల్లారెడ్డి నుంచి తమ భూములను కాపాడాలంటూ నినాదాలు చేశారు. మరో వైపు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నుంచి తమ ప్లాట్లను కాపాడాలంటూ కాప్రా కృష్ణా నగర్ ప్లాట్ ఓనర్స్ నిరసన చేపట్టారు. కాప్రా సర్వేనెంబర్ 647/1, 648/ 654లో భూమిని మంచిర్యాల ఎమ్మెల్యే కబ్జా చేశారంటూ ధర్నాకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. కాగా, ప్రజావాణికి భారీ స్పందన వస్తుంది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజావాణికి భారీగా జనం తరలివచ్చారు. ఇదే క్రమంలో మెదక్ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. ప్రజా పాలన సమావేశం రసాభసగా మారింది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ముందు రైతలు ఆందోళనకు దిగారు. తమ భూములు కబ్జాకు గురైనా అధికారులు పట్టించు కోవడం లేదని ÷ర్ అయ్యారు. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యాక్రమంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడు తుండగా రైతులు ఆందోళన చేశారు. తమ భూములు కబ్జాకు గురయ్యాయని రైతులు ఎమ్మెల్యేను నిలదీశారు. కబ్జాదారులకు తాసిల్దార్ మద్దతిస్తున్నాడంటూ ఆరోపించారు. 10 సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# రెండు జాతీయ పార్టీలను కాదని ఓటేస్తారా?

హైదరాబాద్,గత పార్లమెంట్ ఎన్నికల్లో 9మందిని గెలిపించారు. సారు..కారు..పదహారు అన్న నినాదంతో ముందుకు వెళ్లగా 9మందిని గెలిపించారు. బిజెపికి నలుగురిని, కాంగ్రెస్‌కు ముగ్గురిని, ఎంఐఎంకు ఒక్కరిని గెలిపించారు. 9మందితో గులాబీ బాస్ ఏం సాధించారు. మొక్కుబడిగా వినతిపత్రాలు ఇచ్చి మిన్నకున్నారు. కేంద్రాన్ని నిలదీసి ఒక్కటంటే ఒక్క పని చేయించలేదు. లోపాయకారి ములాఖాత్‌లు తప్ప ఒరిగిందేమీ లేదు. అలాంటి వారు మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి ఏం సాధిస్తారు. ప్రజలు వీరిని గెలిపించి..ఓటును దుర్వినియోగం చేసుకోవడం తప్ప చేసేదేమీ లేదు. తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణదళం పార్లమెంట్‌లో ఉండాలని అంటున్న కెటిఆర్.. గతాన్ని నెమరేసుకుంటే మంచిది. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేకుండా కొట్లాడాలంటే..తెలంగాణ ప్రయోజనాల కోసం పేగులు తెగేదాక అవసర మైతే నిలబడాలి.. కలబడాలంటే బీఆర్ఎస్‌కి మాత్రమే అని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదం. అంతగా బలం ఉండి చేసిందేమీ లేదు. సొంత పనులు చేసుకోవడం, అధికార దర్పం వెలగబెట్టడం తప్ప మరోటి ఉండదు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కెసిఆర్ సిఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. నిజానికి ప్రజల సంగతి పక్కన పెడితే కెటిఆర్ , ఆయన కుటుంబ సభ్యులు మాత్రం బాధపడుతూనే ఉంటారు. తెలంగాణ అన్న పదం తీసేసి భారత రాష్ట్ర సమితి అన్న పేరును పెట్టుకున్నప్పుడే వారికి పేగుబంధం తెగింది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు అడగాలనుకున్న కాన్సెప్ట్‌కు.. పార్టీ పేరుకు మ్యాచ్ కావడం లేదు. అసలు ఇలా అడగాల్సి వస్తుందని ఊహించి ఉంటే.. పార్టీ పేరు మార్చి ఉండేవారు కాదేమో.. ! అందుకే ఇప్పుడు మళ్లీ పార్టీని టిఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ కొందరు గులాబీనేతల్లో వ్యక్తం అవుతోంది. సెంటిమెంట్లను బలంగా నమ్మే గులాబీ నేతలు దీనిపై కసరత్తు చేస్తారా అన్నది చూడాలి. భారత రాష్ట్ర సమితికి ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు డూ ఆర్ డై అనే పరిస్థితిని తీసుకు వచ్చాయి. ఓసారి ఓడిపోయిన వెంటనే ఎన్నికలు ఎదుర్కోవడం ఏ పార్టీకి అయినా కష్టమే. ఇప్పటికే పరాజయం ఎదురైనందున ఇప్పుడిప్పుడే కోలుకోవడం కష్టం. బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీకి దాదాపుగా ఇది అసాధ్యం అని చెప్పాల్సిందే. అలాంటి పరిస్థితిని ఎదుర్కొని పార్టీని మళ్లీ విజయతీరాలకు చేర్చడానికి ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్ సిద్ధమయ్యారు. అయితే ప్రజల్లో పూర్తిగా ప్రజాదరణ కోల్పోయాక మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబితే ప్రజలు నమ్మరు. లోక్‌సభ ఎన్నికల్లో వారి ముందున్న అసలు సవాల్.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలో ప్రజలకు చెప్పడం. అసెంబ్లీకే వద్దనుకున్న ప్రజలు పార్లమెంట్‌కు బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేస్తారన్న సందేహం సహజంగానే వస్తోంది. ఎందుకంటే పార్లమెంట్‌కు ఎన్నికయి వీరు ఒరగబెట్టేదేమీ లేదు.అందుకే మళ్లీ సెంటిమెంట్ పాచికను ముందుకు తెస్తున్నారు. చివరికి తెలంగాణ బలం, తెలంగాణ గళం , తెలంగాణ దళం బీఆర్ఎస్ కాబట్టి ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాయిస్ బలంగా వినిపించాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని ప్రజలకు చెప్పాలనుకుంటున్నాట్లు యువరాజు ప్రకటించారు. తెలంగాణలో 2014లో జమిలీ ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకే సారి జరిగాయి. 2018లో కేసీఆర్ ఆరు నెలలు ముందస్తుగా ఎన్నికలకు వెళ్లారు. అప్పుడు ఆయన ఆలోచన వేరే విధంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జమిలీగా జరిగితే జాతీయ అంశాల ప్రాతిపదికగా ఓటింగ్ జరుగుతుందని అదే జరిగితే తనకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఆయన ముందస్తుకు వెళ్లారు. అసెంబ్లీలో మంచి ఫలితం సాధించారు. రెండోసారి గెలిచిన ఊపులో పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వీప్ చేయవచ్చని అనుకున్నారు. సారు కారు పదహారు నినాదంతో ఎన్నికలకు వెళ్లారు. కానీ ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు ఆసక్తి చూపించలేదు. నాలుగు సీట్లు బీజేపీకి, మూడు సీట్లు కాంగ్రెస్ కు ఇచ్చారు. ఒక సీటు మజ్లిస్ ఖాతాలో ఎలాగూ పడుతుంది. అంటే.. బీఆర్ఎస్ నెంబర్ 9 దగ్గరే ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి లోక్ సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. కానీ ఈసారి అధికారంలో లేదు. పరాజయాన్ని ఎదుర్కొని ప్రతిపక్ష పార్టీగా ఎన్నికలకు వెళ్తుంది. ఓ వైపు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు దూకుడుగా వెళ్తున్న కాంగ్రెస్ , మోదీ మానియా ఇంకా ఉందని హడావుడి చేస్తున్న బీజేపీలను తట్టుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా అంగీకరిస్తున్నారు గనకనే.. తెలంగాణ సెంటిమెంట్ ను నమ్ముకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోతే తెలంగాణకు ఢిల్లీలో వాయిస్ ఉండదని నమ్మించే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మరు. ఎందుకంటే గతంలో వాయిస్ ఇచ్చినా ఒరిగిందేమీ లేదని ప్రజలకు తెలుసు. బీఆర్ఎస్ అని జాతీయ పార్టీగా మార్చినందున... తెలంగాణ కోసమే కొట్లాడుతామని తమను గెలిపించాలని కోరితే ప్రజలు నమ్ముతారా అన్నది కూడా ముఖ్యమే. ఎందుకంటే కాంగ్రెస్ ఎంపిలను గెలిపిస్తే కనీసం ఇక్కడ ప్రభుత్వం ఉన్నందన ఉపయోగం ఉంటుంది. బిజెపి ఎంపిలను గెలిపిస్తే కనీసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా అయినా ప్రయోజనం చేకూరుతుంది.

# కాళేశ్వరంపై విచారణ అనగానే వణుకు



వరంగల్, తెలంగాణలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటూ నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరంలో లోపాలపై న్యాయ విచారణ అనగానే మాజీ సీఎం కేసీఆర్ ఆయన తనయుడు, కేటీఆర్‌లో వణుకు మొదలైందని అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో అమలు చేయలేని కనీస అవసరాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే.. బీఆర్ఎస్ అగ్రనేతల్లో,మాజీ మంత్రుల్లో వణుకు మొదలైందన్నారు. అందులో ఎవరెవరి వాటా ఎంత? ప్రజాధనం ఎంత దుర్వినియోగమైందో కక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా కాలేదు.. కనీసం 100 రోజులు సమయం ఇవ్వకుండా అప్పుడే 100 రోజుల్లో ప్రభుత్వం పడిపోతదని మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో కొంచెం ఆలోచించి మాట్లాడితే బాగుంటదని మంత్రి సురేఖ హితవు పలికారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు ప్రజల సొమ్ముని దోచుకుని, అడ్డంగా బలిసి.. తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కును బీఆర్ఎస్ నేతలు కోల్పోయాని చెప్పారు. ఉద్యమకారులను అన్యాయంగా బయటకు పంపింది ఎవరు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మహిళలపై దాడులు జరిగినప్పుడు గానీ, కొండగట్టు వద్ద జరిగిన ఘోర ప్రమాదం లో 63 మంది చనిపోతే స్పందించని నేతలకు ఇప్పుడు నోరు లేస్తుంది ఎందుకంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఏమైంది.. తెలంగాణకు దళితుడిని తొలి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిందెవరు ? రైతుల రుణమాఫీ ఇస్తామని ఎగ్గొట్టింది ఎవరో చెప్పాలని నిలదీసారు. తొమ్మిది న్నరేండ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. బీఆర్ఎస్ అహంకారంతో పరిపాలన అస్తవ్యస్తమైందన్నారు. అధికారం కోల్పోగానే ఇప్పుడు ప్రజలపై ప్రేమ, అనురాగాలు పుట్టుకొచ్చాయా. ప్రజల కోసం తొలిరోజు నుంచే పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని మంత్రి కొండా సురేఖ అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన అభయహస్తం గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మీ కుటుంబంలోని మహిళలనో, మీ పార్టీ మహిళా లీడర్లనో ఒక్కసారి ఆర్టీసీ బస్సులో ఒక్కసారి ప్రయాణం చేయాలని చెప్పండి. మా హామీలు అమలవుతున్నాయో లేదో తెలుస్తుంది. ప్రజలను లైన్లలో నిలబెట్టి.. ప్రతిరోజు ప్రజలను గోస పెడుతున్నమని మాట్లాడటం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం. గడీలు, ఫామ్ హౌజ్లో ఉన్న కేసీఆర్, కేటీఆర్‌కు ప్రజల బాధలు ఇప్పుడు కనిపిస్తున్నాయా అని మంత్రి కొండా సురేఖ ప్రశ్నించారు. వరంగల్ లో సెంట్రల్ జైల్ ను కూల్చి, హాస్పిటల్ ఎందుకు కట్టారు. హాస్పిటల్ మంచి వాతావరణంలో కట్టాలని సూచిస్తే తప్పుగా ప్రచారం చేశారు. ఆందోళనలు, ధర్నాలపై సైతం నిషేధం విధించి.. ధర్నా చౌక్‌ను ఎత్తేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ కు దక్కుతుందని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రగతిభవన్ ఇనుప బారికేడ్లు తొలగించి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి చేపట్టామన్నారు. శ్వేతపత్రాలతో ఎవరు భయపడుతున్నారు... ? తెలంగాణను అప్పులపాలు చేసింది ఎవరు? కాంగ్రెస్ వస్తే పరిశ్రమలు పోతాయి.. కరెంటు పోతుందని మీరు చేసిన విష ప్రచారం ప్రజలు ఇంకా మరిచిపోలేదు అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు అని, అందుకే ఎన్నికల ప్రచారంలో బీజేపీని కేసీఆర్ విమర్శించలేదన్నారు. లిక్కర్ స్కామ్ ఎటు పోయింది? ఎవరు ఎవరితో అంట కాగారు? ప్రధాని మోదీని ఒక్క మాట అనేందుకు కేసీఆర్ భయపడ్డారు! ల్యాండ్ క్రూజర్ వెహికల్స్ 22 కొనుగోలు చేసి విజయవాడలో పెట్టింది నిజం కాదా? వీవీఐపీల భద్రత కోసం వాహనాలు కొనుగోలు చేయాలని కేబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకుంటే ప్రజలకు ఎందుకు చెప్పలేదు అని ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ అక్రమాలను వదిలేది లేదని హెచ్చరించారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత



ఆదిలాబాద్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. గతం వారం రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎముకలు కొరికే చలితో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజాము నుంచే మంచు దట్టంగా అలుముకొని.. ఉదయం 9 గంటలు దాటినా సూర్యుడు కనపడటం లేదు. పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి ప్రభావంతో వృద్ధులు, చిన్నారులు, రైతులు, వ్యవసాయ కూలీలు అవస్థలు పడుతున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచుతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయాన్నే రహదారి సరిగ్గా కనబడక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నారింజ పండ్ల వాహనం బోల్తా పడింది. తాజాగా, సితగొంది సమీపంలోనూ ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. మరోవైపు, పొగమంచు కారణంగా శనగ, పత్తిపంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయాన్నే ఎక్కడ చూసినా చలిమంటలే దర్శనమిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి చలి తీవ్రత పెరిగిందని.. ఉదయం వాకింగ్ సమయం కూడా ఆలస్యంగానే ప్రారంభమవుతుందని పలువురు చెబుతున్నారు. ఓ వైపు చలి, మరోవైపు పొగమంచుతో ఉదయం పూట బయటకు రావాలంటేనే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అడవులు అత్యధికంగా ఉన్నాయి. దీంతో అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యధికంగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం పూట పొగమంచు దట్టంగా అలుము కుంటోంది. దీంతో రహదారి సరిగ్గా కనబడక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిన్నెధారిలో 12.1, కెరమెరి 12.6, ధనోర 12.6, ఆసిఫాబాద్ 12.9, తిర్యాణి లో 13.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు ఆదిలాబాద్ జిల్లాలోని బజార్ హత్నూర్ లో 13.3, సోనాల 13.3, పొచ్చర 13.5, అర్లి (టి)13.8, నేరడిగొండ 14.0 డిగ్రీలుగా నమోదయ్యాయి. నిర్మల్ జిల్లాలోని పెంబిలో 13.3, కుబీర్ 14.0, జామ్ లో 14.8, బిరవెల్లిలో 15.2 డిగ్రీలుగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లాలోని నీల్వాయిలో 14.5, కొండాపూర్ 14.6, భీమారం 14.7, నెన్నెల్ 14.8, కోటపల్లిలో 15.0 డిగ్రీలుగా నమోదయ్యాయి.

# షర్మిల రాకతో వేడెక్కనున్న ఏపి



విజయవాడ, ఎపి రాజకీయాలు వేడెక్కాయి. అనూహ్య మలుపులు తిరగబోతున్నాయి. షర్మిల రాకతో ఇక తమకు అంతా సానుకూలమే అన్న ధోరణిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అన్నత జగన్ వదిలిన బాణాం ఇప్పుడు బూమరాంగ్ అవుతోంది. ఈ బాణం అన్నను దెబ్బతీయడానికా లేక..టిడిపి, జనసేన, బిజెపిలను దెబ్బతీయడానికా అన్నది ప్రజల చేతుల్లో ఉంది. షర్మిలను ఎపి కాంగ్రెస్ రాజకీయాల్లో దింపేది లేనిదీ ఇంకా స్పష్టం చేయలేదు. అయితే తెలంగాణలో ఆమెతో పనిలేదు. తనవల్లనే తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని షర్మిల చెప్పుకోవడం కూడా అతిశయం తప్ప మరోటి కాదు. ఢిల్లీలో ఓ వైపు షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సమయంలోనే..ఎపి సిఎం జగన్ తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శ పేరుతో కలిసి చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సంక్షేమమే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లిన వైఎస్ జగన్ తను ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చానని పదే పదే చెబుతూనే వస్తున్నారు. ఆ నమ్మకంతోనే వైనాట్ 175 అంటూ ..ఎన్నికలకు వెళ్లడానికి సిద్దంగా ఉన్నారు. సిట్టింగ్‌లను మార్చేయటం, వారసులకు టికెట్లు ఇవ్వటం వంటివన్నీ చేస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో షర్మిల కాంగ్రెస్‌లో చేరి రాజకీయాల్లోనే సంచలనంగా మారనుంది. ఇది రెండోసారి అధికారంలోకి రావాలను కుంటున్న జగన్ ఆశయానికి దెబ్బగానే పరిగణించాలి. జగనన్న వదిలిన బాణంగా ఆ పార్టీ అధికారంలోకి రావటానికి సాయపడిన సొంత రక్తమే ఇప్పుడు బాకులా మారి విజయానికి అడ్డుపడనుందా.. అన్న చర్చ ఇప్పుడు ఎపి రాజకీయాల్లో సాగుతోంది. నిన్నమొన్నటి దాకా తెలంగాణ బిడ్డను అని బలంగా చెప్పిన వైఎస్ షర్మిల ఇప్పుడు శరవేగంగా ఏపీ పొలిటిక్స్ వైపు కదులుతున్నారు. అది కూడా అధికారంలో ఉన్న తన అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఢీకొనబోతున్నారు. రాజకీయాల్లో బంధుత్వాలకు తావులేదని మంత్రి పెద్దిరెడ్డి ప్రకటించారు. ఏ పార్టీతో అవమానాల పాలుపడ్డానని.. తమపై కక్షసాధించారని వైఎస్సార్ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చారో ఇప్పుడు అదే పార్టీలోకి షర్మిల వెళ్తున్నార. ఢిల్లీ వెళ్లి రాహుల్, సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతుండటం కచ్చితంగా జగన్‌కు మింగుడుపడని వ్యవహారమే. జగన్ జైలులో ఉన్నప్పుడు 2014కి ముందు వైసీపీ బాధ్యతలను భుజాన మోస్తూ సుదీర్ఘ పాదయాత్ర చేశారు షర్మిల. 2014 ఎన్నికల్లో టీడీపీని ఓడించాలని విస్తృతంగా ప్రజల్లో తిరుగుతూ పోరాడారు. కానీ టీడీపీ అధికారం కైవసం చేసుకోవటం, ఈలోగా జగన్‌కు బెయిల్ రావటంతో షర్మిల మెల్లగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమయ్యారు. తిరిగి 2019 ఎన్నికల టైమ్‌లో యాక్టివేట్ అయ్యారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా బైబై బాబు అనే నినాదంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లారు. వైసీపీ 151సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించింది. తన కష్టాన్ని అన్నగుర్తించి పార్టీలో కీలకపదవి అప్పగిస్తారని షర్మిల.. భావించగా అది జరగలేదు. ఈ లోగా జరిగిన వేర్వేరు పరిణామాలతో షర్మిల ఏపీ నుంచి బయటకు వచ్చి తెలంగాణలో వైఎస్సాఆర్ పేరు మీద వైఎస్సార్ తెలంగాణపార్టీని స్థాపించారు. తెలంగాణలో కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజావ్యతిరేకతను ఏకం చేస్తూ అనేక ఆందోళనలు, దీక్షలు చేశారు. తీరా ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయలేక అలా అని పొత్తూ పొట్టుకోలేక బయట నుంచి సపోర్ట్ చేశారు. ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని సంచలన నిర్ణయం తీసుకున్నారు. అప్పుడే షర్మిల కాంగ్రెస్ చేరతారనే ప్రచారం జరిగినా అది కాస్త ఆలస్యమై ఆఖరకు ఏపీ వైపు తిరిగింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్‌లో తన అనుచరులతో కలిసి చేరారు. షర్మిలకు ఏపీసీసీ చీఫ్ పదవి ఇస్తారని..ఎన్నికలకు వైఎస్సాఆర్ సెంటిమెంట్ తో షర్మిల కాంగ్రెస్ ను ఏపీలో లీడ్ చేస్తారని ఊహాగానాలు నడుస్తున్నాయి. వైఎస్ సెంటిమెంట్, క్రిస్టియన్ ఓట్ బ్యాంకు షర్మిల ప్రభావితం చేస్తారని అది ఆ వైసీపీకి ఎదురుదెబ్బ కాగలదని అనుకుంటున్నదే. మరికొంత మంది మాత్రం సెంట్రల్ లెవల్లో షర్మిల సేవలను వినియోగించుకోవాలని భావిస్తోందని అంటున్నారు. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణమే ఇప్పుడు అన్న రాజకీయానికి అడ్డుపడుతుందా అనే చర్చ సాగుతోంది. ఈ ఎత్తుగడలు ఫలించి కాంగ్రెస్ ఎపిలో లబ్దిపొందుతుందా అన్నది చూడాలి.

## పిడి కార్యాలయాన్ని ముట్టడించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

విజయవాడ,విజయవాడ పటమటలోని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తంగా మారింది. తమ 24 డిమాండ్లను పరిష్కరించాలంటూ రాష్ట్రం నలుమూలల నుంచి ఏపీ సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు విజయవాడకు తరలివచ్చారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు.. వచ్చిన వారిని వచ్చినట్టే అడ్డుకున్నారు. చుట్టుపక్కల దుకాణాలను సైతం మూసివేయించి ఎక్కడికక్కడ వారిని అరెస్టు చేశారు. కొందరిని ఠాణాలకు, మరికొంతమందిని ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ హాలుకు తరలించారు. గత నెల 20 నుంచి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా.. ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. గోడు వెల్లబోసుకునేందుకు వచ్చిన తమను పోలీసులతో అణచివేతకు గురిచేస్తున్నారన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి, వారి సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

# అమరావతిలో ఆర్-5 జోన్ వ్యవహారం

న్యూఢిల్లీ,అమరావతిలో ఆర్-5 జోన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. వెంటనే విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తి చేశారు. అయితే రాజధానికి సంబంధించిన ప్రధాన పిటిషన్ ఇదేనని, ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉందని రైతుల తరపు న్యాయవాది దేవదత్ కామత్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం పేదలకు సెంటు భూమి ఇచ్చి నివాస గృహాలు.. నిర్మించేందుకు చేసిన ప్రయత్నాలు అడ్డుకున్నారని సింఘ్వీ వాదించారు. ఏం జరుగుతుందో తమకు అన్నీ తెలుసన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా సింఘ్వీ విజ్ఞప్తిని తోసిపుచ్చారు. ఏప్రిల్‌లో నాన్ మిస్లేనియస్ డే రోజు విచారణ జరుపుతామని తెలిపి వాయిదా వేసింది. అందరికీ ఇళ్లు పథకం కింద అందుబాటులో ఉండే ధరలతో వాటి నిర్మాణాలు చేపట్టడానికి వీలుగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్ 5 పేరుతో జోన్ ఏర్పాటు చేసింది. అమరావతిలో పరిధిలో కూడా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను ఇవ్వడానికి ఆర్ 5 జోన్‌ను నోటిఫై చేసింది. తుళ్లూరు మండలంలోని మందడం, ఐనవోలు, మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు గ్రామాల పరిధిలో నిర్మించాలని నిర్ణయించారు. దీనిపై రాజధాని ప్రాంత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపైనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. మూడు రోజుల కిందట ఏపీ రాజధాని అమరావతి కేసు సుప్రీంలో ఏప్రిల్‌కు వాయిదా పడింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసినపిటిషన్‌పై విచారణ చేసిన జస్టిస్



సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త ధర్మాసనం ఈ కేసును ఏప్రిల్ కు వాయిదా వేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు సూచించింది. గత ఏడాది జూలైలో డిసెంబర్‌కు వాయిదా వేసింది. అయితే డిసెంబర్ లో విచారణకు రాలేదు. జనవరిలో విచారణకు వచ్చింది కానీ ఏప్రిల్ కు వాయిదా పడటంతో అప్పటికి ఏపీలో ఎన్నికల ప్రక్రియ దాదాపుగా ముగిసిపోతుంది. రాజధాని అంశానికి ఓ ముగింపు వస్తుందని అంచనా వేస్తున్నారు. అమరావతిపై తదుపరి చట్టాలు చేయడానికి వీల్లేదని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చి రిట్ ఆఫ్ మాండమస్ ప్రకటించింది. అయితే చట్టాలు చేయడానికి వీల్లేదని ప్రకటించడం .. తమ అధికారాల్లో జోక్యం చేసుకోవడమేనని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే హైకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించలేదు.ఆరు నెలల ఆలస్యంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసింది. వేగంగా విచారణ చేయాలని పదే పదే ఏపీ ప్రభుత్వ లాయర్లు సుప్రంకోర్టును కోరారు. అయితే విచారణ అంత కంటే ఎక్కువగా ఆలస్యమవుతోంది. గతంలోనే జూలైకు వాయిదా పడటంతో ఏపీ ప్రభుత్వానికి నిరాశ ఎదురయింది. తీర్పుపై స్టే వస్తే రాజధానిని విశాఖ మార్చాలని సీఎం జగన్ అనుకున్నారు. కానీ కేసు విచారణ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది.

# సంక్రాంతి పండక్కి మహిళలకు ఆర్టీసీ గుడ్‌న్యూస్



హైదరాబాద్,సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రజలకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. పండుగ సమయంలో 4,844 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 625 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. సంక్రాంతికి ప్రత్యేక ఏర్పాటు, మహాలక్ష్మి పథకం అమలు, బస్సు ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై హైదరాబాద్ బస్ భవన్‌లో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సమీక్ష నిర్వహించారు.అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సంక్రాంతికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని చెప్పారు. ఆయా ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ప్రస్తుతం సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద ఇద్దరూ డీవీఎం ర్యాంక్ అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమించామని.. రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను వారు ఉంచుతారని వివరించారు. ఈ సంక్రాంతికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను %ఖూ=జ% నడుపుతోందని, ఏపీకి షెడ్యూల్ సర్వీసులు యథావిధిగా నడుస్తుందని స్పష్టం చేశారు.

ఛార్జీల పెంపు లేదు

సంక్రాంతికి పండుగకు బస్సు చార్జీల్లో ఎలాంటి పెంపు ఉంటుందని, గతంలో మాదిరిగానే సాధారణ చార్జీలతోనే ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు సజ్జనార్ తెలిపారు. సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత బస్సు సదుపాయం అమల్లో ఉందని స్పష్టం చేశారు. మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు.

## హైకోర్టు కొత్త భవనం కోసం వందెకరాలు

హైదరాబాద్,తెలంగాణ కొత్త హైకోర్టు భవనానికి 100 ఎకరాల్లో భూమి కేటాయింపు జరిగింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్, ప్రేమావతిపేటలోని స్థలం మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో 55 జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆదేశాలిచ్చింది. గత నెలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ఎంసీహెచ్‌ఆర్డీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తది నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ దృష్టికి

# తెలంగాణలో పోటీ పెరిగిపోతోందా?

హైదరాబాద్,తాజాగా విడుదలైన ఎమ్మెల్సీ స్థానాల స్థానంలో కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా పోటీ పెరిగింది. దశలవారీగా ఆరు శాసనమండలి స్థానాలను భర్తీచేసే అవకాశం ఉంది. అయితే తాజాగా ఎంఎల్ఏ కోటాలో భర్తీ చేయాల్సిన రెండు స్థానాలకు కేంద్ర ఎన్నికల కమీషన్ నోటిపికేషన్ జారిచేసింది. ఈ రెండు సీట్లు కూడా బీఆర్ఎస్ తరపున ఎంఎల్ఏలుగా ఎన్నికైన కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయినవే. అధికారంలో ఉన్నపుడు కడియం, పాడిని కేసీయార్ ఎంఎల్ఏ కోటాలో ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించారు. మొన్ననే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వీళ్ళిద్దరు స్టేషన్ ఘన్ పూర్, హుజూరాబాద్ నుండి ఎమ్మెల్యేలుగా పోటీచేసి గెలిచారు. దాంతో తమ ఎంఎల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఆ ఖాళీలనేపుడు ఎన్నికల కమీషన్ భర్తీకి నోటిపికేషన్ జారీచేసింది. భవిష్యత్తులో భర్తీ చేయబోయే నాలుగు సీట్ల సంగతి ఎలాగున్నా ఇపుడు వచ్చిన నోటిపికేషన్‌లోనే తాము ఎంఎల్సీలు అవ్వాలని చాలామంది సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి టికెట్ దక్కని నేతలు, అధిష్టానం హామీమేరకు టికెట్లను త్యాగం చేసి మరికొందరు, చాలాకాలంగా ఎలాంటి పదవులకు నోచుకోని మరికొందరు సీనియర్లు ఇలా అనేక కేటగిరిల్లో పోటీపడుతున్నారు. అద్దంకి దయాకర్, చిన్నారెడ్డి, రాములు నాయక్, మహేష్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి, బండ్ల గణేష్, తీన్మార్ మల్లన్న, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వాళ్ళు గట్టిగా పోటీ పడుతున్నారు. రెండుస్థానాల్లో నియమితులవ్వబోయే వాళ్ళు ఫైనల్ అవటంలో రేవంత్ రెడ్డి కూడా ముఖ్యమే. ఎంత పోటీ ఉన్నా



నేరుగా గెలుచుకోబోయేది ఒక్కసీటు మాత్రమే. ఎందుకంటే 40 మంది ఎంఎల్ఏలు ఒక ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓట్లేయాల్సుంటుంది. పార్టీవర్గాల సమాచారం ప్రకారమైతే రేవంత్ సిఫారసంటే అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరామ్ కే ఉంటుందట. అయితే కాంగ్రెస్‌లో రేవంత్‌కి ప్యారెలాల్‌గా ఢిల్లీలోని అధిష్టానంతో కూడా చాలామంది నేతలు మంచి సంబంధాలు మెయిన్ టైన్ చేస్తున్నారు. కొన్నిసార్లు రేవంత్ ను కాదని కూడా అధిష్టానంతో ఓకే చేయించుకోగలిగిన కెపాసిటి చాలామంది నేతలకు ఉంటుంది. మరి ఇపుడు ఆ ఇద్దరి ఎవరో చూడాలి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com